"మేరే సామ్‌నేవాలీ కిడికీ మే.... ఏక్ చాంద్.... సా టుక్‌డా రహతా హే".... అప్పుడే ఆఫీసునుంచి వచ్చిన రామారావు హుషారుగా ఈల వేసుకుంటూ, పాడుకుంటున్నాడు, ప్రక్కింట్లో కిటికీలో నిలబడివున్న అమ్మాయిని చూస్తూ.

ఎదురింట్లో చిక్కు తీసుకుని తల దువ్వుకుంటున్న సుజాత ఠక్కున ఆ పని ఆపేసి, సగం చిక్కుతోనే వేలుముడేసి ... కొంగు నడుం చుట్టూరా దోపి చరచరా నడుచుకుంటూ వస్తోంది.

నిలబడిపోయాడు రామారావు.. సుజాత వాగ్దాటికి నిరుత్తరుడైపోయాడు.. అంతే, మళ్ళీ 'కిటికీ' తెరిస్తే ఎంత ఒట్టంటే, అంత

# కిటికీ

## గంకపాటి సుమిత్ర

గేటు తీసిన చప్పుడు విని.... గుమ్మం లోంచి తొంగి చూశాడు.

హఠాత్తుగా, కోపంగా పుసుగు పుసుగున వస్తున్న సుజాతని చూసి డంగైపోయాడు రామారావు. అతని కాళ్ళు, చేతుల్లో విపరీత మైన వొణుకు మొదలైంది.

"బాప్‌రే! నా మీద యుద్ధం ప్రకటించేలా వుంది.... కొంపదీసి నా ప్రాణానికి ముప్పు రాదుగదా —"

"బాబోయ్!యిప్పుడెలా?" ఈపిటీ కోపంతో యీజీగా వదిలేలాలేదు! పాపిష్టివాడిని.... అత్యాశకి పోయాను.... ప్రక్కింటి అమ్మాయి "అందం"గా వుంది కదా అని.. ప్రేమించాలని అనుకున్నాను ....ఏం జరుగుతుందో ఏమో...." అపర కాళిలా వస్తున్న సుజాతని చూసి బెంబేలుపడి పోయాడు రామారావు.

"ఏయ్! మిస్టర్!" ఈ మధ్య రోజూ చూస్తున్నాను.... అస్తమానం కిటికీ దగ్గిర తిష్ట వేసుకుని కూర్చోవటం.


"ఏం ? వేరే పనేం లేదా ? ఆడది కన్పిస్తే చాలు పోకిరీ వేషాలూ....వెకిలి పాటలూ."

"పైకి చూస్తే పెద్దమనిషిలా వున్నావు. ఏదో చిన్న ఉద్యోగం కూడా వెలగపెడ్తు న్నట్టున్నావు.... అవేం పాడు బుద్ధులు?"

"జాగర్త! ఇంకోసారి...." 'కిటికీ' దగ్గర కన్పించావా ? నాకు.... 'కరాటే' వచ్చు. ఏకీలు కాకీలు వూడదీస్తాను జాగర్త!"

అసలే కళ్ళు పెద్దవి! వాటిని ఇంకాస్త పెద్దవి చేస్తూ. కళ్ళు గిరగిరా తిప్పుతూ, నాలుగు దులిపేసి.. విసవిసా నడుచుకుంటూ, రుసరుసలాడుతూ వెళ్ళిపోయింది సుజాత.

చాలాసేపటి వరకూ, స్థాణువులా




ఒట్టు. కానీ, అతని హృదయ గవాక్షం మాత్రం తెరిచే వుంది.

కిటికీ అయితే మూశాడు కానీ, ఆమెని చూడటం మాత్రం మానలేదు.... కిటికీకి గుండ్రంగా, చిన్న కన్నం పెట్టాడు అందులోంచి సుజాత ఎప్పుడెప్పుడు.... ఏం పని చేస్తుందో గమనించటం. ఇదీ అతను ఆఫీసుకి వెళ్ళేలోగా, వచ్చాక చేసే పని.

ఒక రోజు—

సాయంత్రం అయింది. చీకటి పడు తోంది. లైటు వేశాడు. యథాప్రకారం కిటికీ దగ్గర కుర్చీ వేసుకుని, ఎదురింటికేసి చూడసాగాడు. అంతా చీకటిమయంగా వుంది. సుజాత కనపడలేదు.

వాళ్ళింట్లో కరెంటు పోయిందిలా వుంది. అనుకున్నాడు. అయినా, చూడటం మాత్రం మానలేదు.

ఇంతలో—

"ఏయ్! మిస్టర్! ఇదా. నువ్వు చేస్తున్న పని! కిటికీ తెరవట్లేదు కదా! బుద్ధిమంతుడి వయ్యావనుకున్నాను. ఈ టైమ్ లో నేను ఎందుకు వచ్చానా! అని ఆశ్చర్యపోతు న్నావా? నేను ఒక పనిమీద వచ్చాను. పాపం నీ గుట్టు కాస్తా బయటపడిపో యింది ప్చ్."

"ఏమిటీ? నాతో పని వుందా?"

"అవును."

"అదేమిటో త్వరగా చెప్పండి."

రేపు నాకు ఫైనల్ ఎగ్జామ్ వుంది. మా యింట్లో కరెంట్ పోయింది. కెన్ యూ, లెండ్ మీ లిటిల్ హెల్ప్?"

"వాట్ హెల్ప్ కెన్ ఐ డూ ఫర్ యూ?"

"ఏమీ లేదు! ఈ రోజుకి మీ యింట్లోంచి కనెక్షన్ యివ్వండి చాలు.. రేపు మేము రిపేర్ చేయించుకుంటాం."

ఎప్పుడూ. తనని అసహ్యించుకునే సుజాత తనే స్వయంగా వచ్చి హెల్ప్ అడుగుతుంటే ఆశ్చర్యం వేసింది....

"మై గాడ్! నేను చేస్తున్న వెధవ పని కనిపెట్టేసింది...." తన స్థితికి తనే సిగ్గు పడ్డాడు

"ష్యూర్! ష్యూర్! మీకు హెల్ప్ చేసే భాగ్యం కలిగింది. అంతకంటేనా? ఉండండి. నా దగ్గర ఎక్స్టెన్షన్ వైరుంది యిప్పుడే తీసుకువచ్చి కనెక్షన్ యిస్తాను" అంటూ లోపలికి వెళ్ళి క్షణంలో వైరుతో సహా తిరిగి వచ్చాడు.

"ప్లీజ్ బీ సీటెడ్!" అన్నాడు నిలబడే తన రూమ్ని పరిశీలనగా చూస్తున్న సుజాతతో.

"డజంట్ మేటర్! త్వరగా కనెక్షన్ యివ్వండి. చదువుకోవాలి. అసలే ఎకౌంట్స్‌లో నాకు డౌట్!"

"ఐ..సీ! మీరు బి.కాం స్టూడెంటు అన్న మాట! మీకు ఆ సబ్జెక్ట్ డౌట్ అయితే, నా దగ్గరకి రండి... మీకు ట్యూషన్ చెబుతాను. నెక్స్ట్ యియర్.. అప్పియర్ అవ్వచ్చు...." అన్నాడు. ఎలాగైనా, పరిచయం పెంచుకుని ముందుకి ప్రొసీడ్ అవ్వాలనే వుద్దేశంతో.

ఈసారి ఆశ్చర్యపోవటం సుజాత పంతైంది.

"ఏమిటీ! మీరు, మీరు..నాకు ఎకౌంట్స్ చెప్తారా? థ్యాంక్యూ! థ్యాంక్ యూ! అన్నట్టు మీరేం చదువుకున్నారు?"

"నేనా! అబ్బే! పెద్దగా ఏమీ చదువుకోలేదు లెండి... బి. కాం...ఫస్టు క్లాసులో పాసయ్యాను .ఆర్థిక యిబ్బందులవల్ల సి.ఏ. మధ్యలోనే డిస్‌కంటిన్యూ చేసి. బ్యాంక్‌లో క్లర్క్‌గా చేరాను."

సుజాత కళ్ళెత్తి అతనివైపు చూసింది. తడితో మెరుస్తున్న ఆ కళ్ళల్లో ఆనందం, కృతజ్ఞత, ఆరాధన స్పష్టంగా తొణికిసలాడుతుంటే—

"మీ ఋణం ఎలా తీర్చుకోవాలో తెలియట్లేదు." అంది అస్పష్టంగా.

"థాంక్ గాడ్! యిప్పటికైనా మీరు నన్ను అర్థం చేసుకున్నారు." సుజాత కళ్ళల్లోకి చూస్తున్న రామారావుకి ఇన్నాళ్ళుగా తను పడిన ఆరాటం, శ్రమ... ఒక్కసారిగా... ఆవిరి అయిపోయినట్లుగా అనిపించింది. అతనికి కొండంత ధైర్యం వచ్చినట్లయింది.

ఆమె కళ్ళల్లోని మెరుపు అతని హృద



యంలో కోటి వీణలు మ్రోగించినట్లయింది. అతని హృదయ గవాక్షం యిప్పుడు పూర్తిగా తెరుచుకుంది.

"ఫస్ట్ ఆఫ్ ఆల్. మీకు నేను 'సారీ' చెప్పుకోవాలి.. కిటికీలోంచి మిమ్మల్ని గమనించటం తప్పేననుకోండి.. మళ్ళీ.. మళ్ళీ.. చూడాలన్పించే మీ అందం.. నన్ను పిచ్చివాడిని చేస్తోంది. మత్తెక్కిస్తోంది. మిమ్మల్ని చూడకుండా ఒక్క 'క్షణం' కూడా వుండలేను. ఐ లవ్ యూ! రియల్లీ ఐ లైక్ యూ సుజా!" అంటూ పాడటం మొదలుపెట్టాడు.

"ఆపండి: మీకు సినిమా పాటల పిచ్చిలా వుందే! ఐ హేట్ ఫిల్మ్ సాంగ్స్. స్పెషల్లీ తెలుగు సాంగ్స్. ఐ లైక్ వెస్టర్న్ మ్యూజిక్! దయచేసి నా ముందెప్పుడూ ఇలాంటి పిచ్చి పిచ్చి పాటలు పాడకండి. మీరు నాకు ఎకౌంట్స్ నేర్పుతారా? లా గురించి క్లాసెస్ తీసుకుంటారా? అదేదో ముందే చెప్పండి. ఒకవేళ అలాంటిదేదైనా వుంటే.... ఎలా జాగర్తపడాలో నాకు తెలుసులెండి" అంది కరాటే ఫోజు పెట్టి.

* * *


మర్నాడే ట్యూషన్ ప్రారంభించాడు రామారావు. ఆరు నెలలు కష్టపడి చెప్పాడు. ఎకౌంట్స్ తెగ నూరిపోశాడు.

"ఈజీగా ఫిఫ్టీ పెర్సెంట్ తెచ్చుకోగలను" అంది సుజాత.

"ఆఫ్టరాల్ ఫిఫ్టీయేనా. ఇంతా కష్టపడి నేను ట్యూషన్ చెబితే!" అన్నాడు హేళనగా సుజాతని వుడికించాలనే వుద్దేశంతో

"అవున్లెండి! మీకు ఎగతాళిగా వుంది కదూ! ఆ సబ్జెక్టు నాకు సరిగ్గా రాదని ముందే ఒప్పుకున్నానుగా!" అంది అతని మాటలకి వుడుక్కుంటూ!

"అబ్బ! ఎంత అందంగా వున్నావో. సుజా నిన్ను కావాలనే అన్నాను. కోపంలో వున్న నిన్ను చూడాలంటే నాకు సరదా! యిప్పుడు నిన్ను ఏం చెయ్యాలనుందో తెలుసా?"




"ఏం? ఏం చేస్తారేం?" అన్నట్లు కోపంగా చూసింది అతనివైపు.

"అవును...అన్నట్లు నీకు లెసన్స్ చెప్పినందుకు నాకు ఫీజు ఏమిస్తావ్?" అన్నాడు ఓరకంట సుజాతని చూస్తూ.

"ఫీజా! ఎంతిమ్మంటారో మీరే చెప్పండి..మా డాడీని అడిగి యిస్తాను.." అంది అర్థం కానట్టు నటిస్తూ.

"మీ డాడీని అడిగి ఫీజు యిస్తావా? ఆయన్ని అడిగే చేరావా ట్యూషన్‌లో?" అంటూ.అమాంతం..గట్టిగా..సుజాతని తన కౌగిలిలో బంధించి కసిగా ఆమె పెదవుల్ని కొరికేశాడు.

"యూ! స్టుపిడ్! బాస్టర్డ్! బీయింగ్ ఎన్ ఎడ్యుకేటెడ్. యూ ఆర్ బిహేవింగ్ లైక్ ఎ డాగ్" అంటూ అతని గుండెల మీద ఒక దెబ్బ వేసి పరుగుతీసింది.

దీనికి పర్యవసానం ఎలా వుంటుందో అని రామారావు బెంబేలుపడిపోయాడు..

అతని ఊహకి విరుద్ధంగా ఆ మరునాడే సుజాత తండ్రి శుభవార్త మోసుకొచ్చాడు

త్వరలోనే రామారావు సుజాతలు ఒకటయ్యారు.

"సుజా! నిన్ను నాదానిగా చేసినందుకు కిటికీకి థ్యాంక్స్ చెప్పాలి ముందు" అన్నాడు.

"సిగ్గు లేకపోతేసరి! కిటికీలోంచి రౌడీ వేషాలేసి- పైగా థ్యాంక్సట. యింక ఆ విషయాలు తల్చుకోవడం కూడా ఎందుకు?"

"అలా అనకు సుజా! ఆ కిటికీయే లేకపోతే నీ పరిచయభాగ్యం నాకు కలిగేదా?

"నా జీవితంలో ప్రేమ, పెళ్ళి అన్నీ ఆ కిటికీ వల్లే. నా కత్యంత ప్రియమైనదీ ప్రాణమైనది కిటికీ" అన్నాడు.

ఆ విధంగా వారి ప్రేమ పెళ్ళిగా మారింది. పెళ్ళి అయిన కొద్ది రోజుల్లో వైజాగ్ ట్రాన్స్‌ఫర్ అయింది.

సముద్రం పక్కనే ఇల్లు దొరికింది. అందమైన సాయంత్రాలు కిటికీ దగ్గర కూర్చుని గడిపేవాడు. అందులోంచి దూరంగా, అందంగా వున్న సముద్రాన్ని చూస్తూ చెప్పలేని రసజ్ఞతకు లోనయ్యేవాడు. ఆ రసజ్ఞత కవితాదృష్టిగా మారింది. ఫలితం రామారావు గొప్ప కవిగా మారిపోయాడు.



తను కవి కావటానికి కారణం.. కిటికీ అనుకున్నాడు. మరొక్కసారి కిటికీకి థేంక్స్ అనుకున్నాడు.

"ఆ కిటికీకి నాకూ వున్న అవినాభావ సంబంధం ఏమిటో?" తనలో తనే నవ్వుకున్నాడు.

ఒక రోజున సుజాత నిద్ర లేస్తూనే, గాభరాగా, ఖంగారు పడుతూ, తట్టి లేపింది భర్తని—

"ఏమండీ! లేవండీ ఏమిటా మొద్దు నిద్ర?" అంటూ కుదిపింది భర్తని.

"అబ్బ! వుండు సుజా! ఈ రోజు సండేకదా! నన్ను రెస్టు తీసుకోనీ!" అంటూ నసుగుతూ మళ్ళీ ముసుగు తన్నాడు.

"ఇదిగో! నేను సీరియస్‌గా చెప్తున్నాను. నా మెళ్ళో మంగళసూత్రం గొలుసు ఏమైందో! దండెం మీద హేంగర్‌కి తగిలించిన బట్టలన్నీ కన్పించట్లేదండీ!" కంగారు పడుతోంది సుజాత.

"ఆఁ !!" అంటూ ఒక్కసారిగా వులిక్కిపడి లేశాడు.

"అదేమిటీ! మనం పడుకునేసరికే



E.RAMESH REDDY. NAGPUR.

రాత్రి పన్నెండయిందిగా. అప్పుడు కూడా నీ మెడలో గొలుసువుందే! యింతలో ఏమైంది? దండెంమీద బట్టలు ఏమయినట్టు?" అంటూ కిటికీ వైపు చూశాడు.

అప్పుడర్థమైంది అతనికి. కిటికీకి దగ్గరగా పడుకున్న సుజాత మెడలో గొలుసూ దండెంమీద బట్టలూ దొంగలు కిటికీలోంచి లాగేసి వుంటారని.

"నేను అంటూనే వున్నాను, రాత్రిళ్ళు కిటికీ వేద్దామండీ అంటే విన్నారా? నా బంగారు కిటికీ మూస్తే నిద్ర పట్టదు అంటూ మొండిపట్టు పట్టారు...

"ఇప్పుడు చూడండి .. నాలుగు కాసుల బంగారు గొలుసు, రెండువేల రూపాయల బట్టలూ పోయాయి. యిప్పటికైనా తీరిందా కిటికీమీద మోజు" అంది అక్కసు వెళ్ళబోస్తూ.

రామారావుకి కిటికీమీద చెప్పలేనంత కోపం వచ్చింది. కోపంతో అతని ముఖం ఎర్రబడింది. అతని కళ్ళు క్రోధంతో నిండిపోయాయి. పిడికిళ్ళు బిగించి లేచాడు.

"ఇన్నాళ్ళూ, నాకెంతో వుపకారం చేస్తున్నావని నిన్ను ప్రేమగా చూస్తే.. యింత ద్రోహం చేస్తావా?" అంటూ, కిటికీని పిడిగుద్దులు గుద్ది తలుపులు భళ్ళున మూసేశాడు.. మరి మళ్ళీ కిటికీ ముఖం చూడలేదు! కిటికీ తెరిస్తే ఎంత ఒట్టంటే అంత ఒట్టు.

1,00,000 మందికి పైగా హిప్నటైజ్ చేసి,
యండమూరి వీరేంద్రనాథ్ 'తులసీదళం' లో జయదేవ్ పాత్రకి ఊపిరి పోసిన...
OUR FRONTMAN ప్రొ॥ నాగరాజ్
మీకు హిప్నాటిజం నేర్పుతారు.
6 నెలల పోస్టల్ మరియు పర్సనల్ కోచింగ్ కోర్సు...

శాస్త్రీయమైన అవగాహన కోసం, ఒక క్రొత్త వృత్తిని చేపట్టటం కోసం, దురలవాట్లు మాను కొని ఆరోగ్య కరమైన మనుగడ కోసం !!
* తెలుగులో, ఇంగ్లీషులో కోర్సులు నిర్వహింపబడతాయి.

* ప్రాస్పెక్టస్ మరియు అప్లికేషన్ ఫారం (అన్ని వివరణలతో కూడిన అందమైన పుస్తకం) కోసం 10 రూ M.O. పంపండి. కోర్సు ఫీజులో ఈ 10 రూ.లు మినహాయిస్తారు.

వివరాలకు:
INDIAN ACADEMY OF HYPNOSIS
Dept.2 49 III Floor, ABIDS SHOPPING COMPLEX,
Opp. HOTEL EMERALD, HYDERABAD-500 001.

